# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 18 జూన్, 2026 | పేజీలు :08




# సోలార్ ప్లాంట్ పెట్టండి లాభాలు ఆర్జించండి


### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**ప్రజాపక్షం/చొప్పదండి :** సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే పెద్దఎత్తున లాభాలు ఆర్జించే అవకాశం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

తరువాయి 2లో...

# కవిత పర్యటన ఎఫెక్ట్.. కార్మికుల వేతనాల్లో కోత

**ప్రజాపక్షం/కాసిపేట :** హెచ్ఎంఎస్ యూనియన్, తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఈ నెల 15న చేపట్టిన బాయిబాట కార్యక్రమం నేపథ్యంలో కాసిపేట1 గనిలో హాజరైన కార్మికుల వేతనాల కోత అంశం చర్చనీయాంశంగా మారింది. కవిత పర్యటనలో భాగంగా హెచ్ఎంఎస్ కలిసి తొలుత కాసిపేట1 గనిని సందర్శించి కార్మికులతో సమావేశమయ్యారు. అనంతరం గేట్ మీటింగ్ నిర్వహించి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. అయితే ఈ సమావేశానికి హెచ్ఎంఎస్ యూనియన్ కు అనధికార గేట్మీటింగ్ కు ముందస్తు అనుమతి లేదని సింగరేణి యాజమాన్యం నోటీసు బోర్డు పై బుధవారం స్పష్టం చేసింది. సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులకు తమ జీతం నుండి నష్టపోయిన సరిపడా పని గంటలను వినియోగించుకున్నందున ఆ సమయానికి సంబంధించిన వేతనాన్ని కోత విధించినట్లు యాజమాన్యం పేర్కొంది. కార్మికుల వేతనాల్లో కోత విధించడంపై కార్మిక వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. ఈ వ్యవహారం ప్రస్తుతం సింగరేణి కార్మిక వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



ఇందుమూలముగా కాసీపేట -1 ఇంక్లైన్ ఉద్యోగులకు తెలియజేయునది ఏమనగా, తేదీ 15.06.2026 రోజున HMS యూనియన్ ద్వారా జరిగినటువంటి అనధికార / అనుమతి లేని గేట్ మీటింగ్ కు హాజరైన ఉద్యోగుల జీతం నుండి నష్టపోయిన పని గంటలకు సరిపడా జీతం (Proportionate wages) ఆ రోజు జీతం నుండి కోత విధించబడును . కావున ఉద్యోగులు గమనించగలరు .

మేనేజర్, కాసిపేట-1 ఇంక్లైన్




# శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల పునః ప్రారంభం

### ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి


**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని బాగులవాడలో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్‌పాఠశాల పున ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కొత్త విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ వేడుకకు తలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అధికారికంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రీ మాట్లాడుతూ, విద్యార్థులకు కేవలం విద్యాబుద్దులు అందచడమే కాకుండా, వారిలో క్రమ శిక్షణ, భారతీయ సంస్కృతి సాంప్రదాయలు మరియు నైతిక విలువలను పెంపొందించడంలో సరస్వతీ శిశు మంది ర్ పాఠశాలలు దేశంలో విశిష్టమైన పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకూడదని, అది విద్యార్థులలో మంచి వ్యక్త్వి నిర్మాణానికి తదోహదపడినప్పుడే దానికి సార్థకత చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజహితం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం ఇలాంటి ఉన్నత మైన లక్ష్యాలతో పనిచేస్తున్న విద్యా సంస్థలను ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ఈ ఘనమైన పున ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, ప్రధానాచార్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతీ ఫిర్యాదుపై తక్షణ స్పందన

ఎస్పీ జి.జానకీ షర్మిల




# ఆదిత్యా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో 3.6 కిలోల కణతి తొలగింపు



**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణంలోని ఆదిత్య మల్టి స్పెషాలిటీ ఆసుపత్రిలో ఓ మహిళ గర్భాశయంతో 3.6 కిలోల కణతిని ఆపరేషన్ చేసి తొలగించారు. 46 ఏళ్ళ వయస్సు గల ఓ మహిళ కడుపునొప్పితో బాధపడుతూ ఆదిత్యా మల్టీస్పెషాలిటీ ఆసుపత్రికి చికిత్స నిమిఈత్తం వచ్చింది. వైద్యులు స్కానింగ్ చేసి ఆమె గర్భాశయంలో పెద్ద కణతి ఉన్నట్లు గుర్తించారు. డాక్టర్లు శివ ప్రసాద్ కాశినాథ్, ఆజయ్ వైద్య బృందం ఆరుదైన ఆపరేషన్ చేశారు గర్భాయం నుంచి 3.06 కిలో కణతిని తొలగించి ఉపశమనం కలిగించారు.



## నామినేషన్‌లో చైర్మన్ మొలుగు

**ప్రజాపక్షం/జమ్మికుంట :** చేనేత సహకార సంఘం ఎన్నికల ప్రక్రియలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి ఎన్నికలలో డైరెక్టర్లుగా మామిడాల మనోహర్, శోభ, రామదాసు, వజయ, చుంచు సతీష్ నామినేషన్లు వేయడం జరిగిందని తెలిపారు.

## వార్డులను సందర్శించిన చైర్మన్



**ప్రజాపక్షం/జమ్మికుంట :** రానున్న వర్షాకాలం దృష్ట్యా వరదనీటి సమస్య డ్రైన్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు గాను జమ్మికుంట పట్టణ పరిధిలోని 18వ వార్డును సందర్శించి వార్డు ప్రజల సౌకర్యార్థం వారి యొక్క అభిప్రాయాలు తెలుసుకొని సమస్యలు తలెత్తకుండా త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోలుగురి సురేశ్ వడ్లకొండ రమేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టికీ మురుగు నీటి శుద్ధీకరణ మంజూరు

**ప్రజాపక్షం/జమ్మికుంట :** రాష్ట్రంలో మున్సిపల్‌లో పెరుగుతున్న జనాభా వాటి నుంచి నిత్యం మురుగునీటి వెలువడుతున్న నేపథ్యంలో నీటిని శుద్ధీ చేసే పర్యావరణాన్ని కాపాడేందుకు మురుగునీటిని శుద్ధీకరణ చేసే కర్మాగారాన్ని జమ్మికుంట మున్సిపాలిటీలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందని దానికి సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ తెలిపారు. ప్లాంట్ ఏర్పాటుకు హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు రూ.45 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మురుగు నీరు శుద్ధి చేసే కర్మాగారాలు, జమ్మికుంట మున్సిపల్‌కు కేటాయించిందని దానికోసం అధికారులతో ఇక్కడున్న పరిస్థితులను సీఎం దృష్టికి, అధికారుల దృష్టికి ప్రణవ్ తీసుకెళ్లగా మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపల్‌లో నెలకొన్న సమస్యలను ఒక్కోక్కటిగా తీరుస్తామని ఈ కర్మాగారాన్ని మున్సిపాలిటీకి కేటాయించిన సిఎం రేవంత్ రెడ్డికి ప్రణవ్ బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# సోలార్ ప్లాంట్ పెట్టండి.. లాభాలు ఆర్జించండి

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. 1 మెగావాట్ సామర్థ్యంతో ఏర్పాటు చేసే ఒక్కో సోలార్ ప్లాంట్ ద్వారా ఏటా రూ.50 లక్షల ఆదాయం పొందే అవకాశం ఉందని అన్నారు. బుధవారం చొప్పదండి పర్యటనలో భాగంగా మంత్రి బండి సంజయ్ కుమార్ తొలత జన ఔషది కేంద్రాన్ని సందర్శించారు. ఔషదీ కేంద్రానికి వస్తున్న ఆదరణపై ఆరా తీశారు. అతి తక్కువ ధరలతో జన ఔషదిలో మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం చొప్పదండి శివారులో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను ఆయన సందర్శించారు. ప్లాంట్ ఏర్పాటుకు అయిన ఖర్చు, రుణం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పిఎం కుసం పథకంలో భాగంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటును ప్రోత్సహిస్తోందని ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన వ్యయంలో 80 శాతంకి పైగా నాబార్డు రుణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో తొలిసారి చొప్పదండి లోనే సోలార్ ప్లాంట్ ఏర్పాటు కావడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాలు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకొని ఆదాయం సమకూర్చుకోవాలని కేంద్రం అన్నివిధాల సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ, తాల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, చేపూరి సత్యనారాయణ, మొగిలి మహేశ్, కౌన్సిలర్లు రాజన్నల రాజు, జిట్ల మంగ కుమార్, గొల్ల గట్టయ్య, గుండెటి శివశంకర కొమ్ము రమేశ్, ఎడ్ల సురేశ్, చల్ల అనుష్, గుంట రవి, తోట కోటేశ్, పెద్ది వీరేశం, గంగు సంపత్, ఏనుగు దామోదర్ రెడ్డి, కళ్లెం మనీశ్ రెడ్డి, మడిపల్లి రాజు, తిరుపతి, మొగిలి సారయ్య, సింగిరెడ్డి భూమిరెడ్డి, బత్తిని ప్రశాంత్, ఊకంటి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఫిర్యాదుపై తక్షణ స్పందన

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్పీ మాట్లాడుతూ భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11 మంది అర్జీదారుల నుండి పిర్యాదులను స్వీకరించి ప్రతీ పిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్‌ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికాఉలకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో షీ టీం పాత్ర**

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడంపై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అక్రమంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్ అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో తమ ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పాఠశాలలోనే పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్నారని , మార్కెట్ రేట్ కంటే ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువు కోసం తమ రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడుతుంటే వారి శ్రమను ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల రూపంలో, యూనిఫాంల రూపంలో దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఉన్న ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.

## ఎఐటియుసి నాయకులపై వ్యక్తిగత దూషణలు మానుకోవాలి

### కవిత పార్టీ పేరుతో బురదజల్లితే ఎండగడతాం: ఎఐటియుసి ఆర్జీ వన్ జి.ఎం.కమిటి సభ్యులు పి.విజయలక్ష్మీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కవిత పార్టీ పేరున కొంతమంది ఏఐటీయుసి నాయకునిపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి), ఆర్జీ వన్ జి.ఎం.కమిటి సభ్యులు పి.విజయలక్ష్మి తీవ్రంగా హెచ్చరించారు. ఏదైనా విధానపరమైన విమర్శలు చేసే స్వేచ్ఛ ఎవరికైనా ఉందని, అదే సందర్భంలో వాటికి స్పందించే హక్కు కూడా ఉంటుందని ఆమె గుర్తు చేశారు. కవిత బాయి బాట పేరున ఆమె రాజకీయాలు చెప్పుకుంటే తప్పులేదు కాని, ఏఐటీయుసిపైన, ఎర్రజెండా పైన బురదజల్లితే ఎవరినైనా ఎండగడుతామని, అదే మా నాయకులు చేశారని ఆమె స్పష్టం చేశారు. దానికి కవితను సపోర్టు చేస్తూ ఒక మహిళ మా ఏఐటీయుసి నాయకున్ని వ్యక్తిగతంగా దూషించడం సహించరాని విషయమని, అలాంటివి మానుకుంటే మంచిదని, లేకుంటే బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. కవిత తన తండ్రితో పది సంవత్సరాల పాలనలో ఏ విధంగా సింగరేణిని దోచుకున్నదో సింగరేణి కార్మికులకు తెలియనిది కాదని, సింగరేణి క్లరికల్ రిక్రూట్‌మెంట్ కుంభకోణంలో ఎన్ని లక్షలు దోచుకున్నదో తెలియనిది కాదని ఆమె ధ్వజమెత్తారు. టీబీజీకేఎస్ యూనియన్‌కు గౌరవాధ్యక్షురాలిగా ఉండి కార్మిక హక్కులను ఏ విధంగా కాలరాసిందో మర్చిపోయి, ఇప్పుడు కార్మిక హక్కుల గురించి ఆమె మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విజయలక్ష్మి ఎద్దేవా చేశారు. ఈ విషయాలు మరచి వ్యక్తిగత దూషణలు చేస్తున్న ఆ మహిళపై మేము తిరిగి వ్యక్తిగత విమర్శలు చేస్తే ఆ మహిళ పరువు ఏమవుతుందో, దూషించిన ఆ మహిళ, ఆమెతో తిట్టించిన దొంగ కార్మిక నాయకులు ఆలోచించుకోవాలని ఆమె గుర్తు చేశారు. మహిళల పట్ల గౌరవం ఉంది కాబట్టి మేము ఆమె పరువు తీయకుండా వదిలివేస్తున్నామని, ఇలాంటి దూషణలు తిరిగి చేస్తే నేను కూడా వ్యక్తిగత పరువు తీయడానికి వెనుకాడబోమని పి.విజయలక్ష్మి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## ప్రాథమిక విద్యే బంగారు భవిష్యత్తుకు పునాది

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :** పిల్లల భవిష్యత్ ఎదుగుదలకు ప్రాథమిక విద్యే బలమైన పునాదిగా నిలుస్తుందని మండల ప్రాథమిక పాఠశాల చేడ్వాయి ప్రధానోపాధ్యాయులు జి. అశోక్ చందర్ అన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా బుధవారం మండలంలోని చేడ్వాయి మండల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు నిరంతరం ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిరే నానాజీ, మండల విద్యాధికారి రమేష్‌బాబు, ఉపాధ్యాయులు శ్రీకాంత్, వెంకటేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చిన్నారులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** తంగళ్ళపల్లి మండలం కెసిఆర్ నగర్‌లో ఫుడ్ పాయిజన్‌కు గురై చికిత్స పొందుతున్న చిన్నారులను నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణిలు ఆసుపత్రిలో చిన్నారులం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం కెసిఆర్ నగర్‌లో సోమవారం సాయంత్రం పానీ పూరీ తిన్న అనంతరం సుమారు ఇరువై మంది చిన్నారులు అస్వస్థతకు గురికాగా మంగళవారం ఉదయం నుండి ఒక్కొక్కరుగా పిల్లలు వాంతులు, కడుపునొప్పి వంటి లక్షణాలతో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి చేరి చికిత్స పొందుతున్నారని తెలియగానే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు పిల్లల యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని అవసరమైతే వారికి మెరుగైన వైద్య సేవలు అందించేలా తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆసుపత్రి అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీరు వెంట కౌన్సిలర్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/నేరడిగొండ :** తాంసి మండలం గోట్కూరు గ్రామంలో కుంటాల రాములు నూతన గృహప్రవేశ మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కుంటల రాములు కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపి వారికి మెమెంటోను బహుకరించారు. అనంతరం రాములు కుమారుడు విజయ్, కోడలు, పిల్లలను పలకరించి, వారు జీవితంలో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వర్గలోక రథం విరాళం



**ప్రజాపక్షం/ దిలావర్‌పూర్ :** మానవత్వమే పరమార్థంగా భావించి, సామాజిక సేవలో ఎప్పుడు ముందుండే దేవేందర్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ దేవేందర్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. దిలావర్‌పూర్ మండలం లోని న్యూ లోలం గ్రామానికాయన తన స్వంత ఖర్చులతో దాదాపు రూ.240 000 వ్యయంతో ఒక స్వర్గలోక రథాన్ని చేయించి బహూకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో లోలం గ్రామస్తులు డాక్టర్ దేవేందర్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన చేసిన ఈ గొప్ప సాయాన్ని కొనియాడుతూ, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు కలిసి డాక్టర్ దేవేందర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా న్మానించి సత్కరించారు. సమాజానికి డాక్టర్ దేవేందర్ రెడ్డి సేవలు ఎంతో అవసరమని, ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత, ఉప సర్పంచ్ ముతయం వెంకట్ రెడ్డి, వార్డుల సభ్యులు, మాజీ సర్పంచ్ వీడిసి, సభ్యులు గ్రామ ప్రజలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మెల్యే ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు

## జగిత్యాల అభివృద్ధిపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి



**ప్రజాపక్షం/జగిత్యాల :** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ద్వంద వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి బోగ శ్రావణి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని కమల నిలయంలో బుధవారం శ్రావణి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.అధికారిక కార్యక్రమంలో కనీస మర్యాదలను పాటించకుండా ఎమ్మెల్యే ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను విస్మరించడం బాధాకరమని అన్నారు.సభా మర్యాదల గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యేకు ఉందా అని ప్రశ్నించారు. కార్యక్రమాల్లో పెయిడ్ బ్యాచ్‌లతో పార్టీ నినాదాలు చేయించడం, కావాలనే రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరించడం కాంగ్రెస్ నాయకులకే అలవాటైందని విమర్శించారు.కోరుట్ల, జగిత్యాల పట్టణం అభివృద్ధి మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉన్న సమయంలో సెంట్రల్ డివైడర్లను రాళ్లతో కాకుండా కాంక్రీట్‌తో నిర్మించాలని అధికారులకు లేఖ రాసింది మీరే కాదా అని ప్రశ్నించారు.గతంలో ఎంపీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తానని చెప్పి కేంద్ర మంత్రులను కూడా కలిపించారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఎమ్మెల్యే స్వార్థ రాజకీయాల కారణంగానే కేంద్ర విద్యాలయానికి వాలంటరీ స్థలాన్ని కేటాయించకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.వాలంటరీ స్థలంలో జరుగుతున్న అక్రమ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అమృత్ 2.0 పథకం కింద రాయికల్‌కు రూ.15 కోట్లు, జగిత్యాలకు రూ.38.60 కోట్లు మంజూరైనా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. శంకుస్థాపన చేసి సంవత్సరం గడిచినా పనులు ముందుకు సాగకపోవడం దురదృష్టకరమన్నారు.యావర్ రోడ్ విస్తరణ విషయంలో ఎమ్మెల్యే, చైర్మన్, కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు.ఎమ్మెల్యే రాజకీయ బాగోతాలను ఒక్కొక్కటిగా ప్రజల ముందుకు తీసుకొస్తామని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా కోశాధికారి సుంకేట దశరథరెడ్డి, సిరిపురపు శ్రీనివాస్, గట్టేపల్లి జ్ఞానేశ్వర్,దూరిశెట్టి మమత,గుండేటి సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుతో ఉద్యోగావకాశాలు



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికత ద్వారా భవిష్యత్తులో ఉద్యోగావకాశాలు మరింత పెరుగుతాయని మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకయ్య పేర్కొన్నారు. అక్కఅన్న మెంటర్షిప్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం "కృత్రిమ మేధస్సు – డిజిటల్ లెర్నింగ్" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏఐ రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు అర్థం చేసుకుని అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ మెంటర్లు టీ. దేవన్న, బి. రాజేందర్, ఏ. మనోజ్ కుమార్, బోధనేతర సిబ్బ ంది,విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకయ్య నేతృత్వంలో కళాశాల సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయని,విద్యార్థుల భద్రతతో పాటు కళాశాల ఆస్తుల సంరక్షణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ సమస్యల నివారణకు తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వద్దు.. ప్రభుత్వమే ముద్దు

## నంచర్లలో ప్రైవేట్ స్కూల్ బస్సులను అడ్డుకున్న గ్రామస్తులు



**ప్రజాపక్షం/పెగడపల్లి :** "ప్రైవేట్ పాఠశాల వద్దు.. ప్రభుత్వ పాఠశాల ముద్దు అనే గొప్ప ఆశయంతో నంచర్ల గ్రామ పంచాయతీ పాలక వర్గం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. గ్రామంలోని విద్యార్థులందరూ స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి, నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలనే ఉద్దేశ్యంతో పంచాయతీ పాలక వర్గం ప్రత్యేక తీర్మానం చేసింది. ఈ తీర్మానంలో భాగంగా, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన బస్సులు గ్రామంలోకి రాకుండా పాలక వర్గం నాయకులు, గ్రామస్తులు కలిసి బుధవారం అడ్డుకున్నారు. గ్రామ సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యాధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉన్నాయని, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రతి బిడ్డ స్థానిక ప్రభుత్వ బడిలోనే చదవాలన్నదే తమ పాలక వర్గ సంకల్పమని స్పష్టం చేశారు. ఈ వినూత్న విద్యా చైతన్య కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, వార్డు సభ్యులు సాయిల్ల రాకేష్, కుంటాల లక్ష్మి కాంతం, సుంకే రాధ, తడగొండ సురేష్, అకం గంగాధర్, మ్యాకల రాయమల్లు, సల్కమ్ మహేందర్, చేపూరి సురేష్ పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లు పద్మ, ఉమారాణి, వనిత, గ్రామ పంచాయితీ సిబ్బంది రాముతో పాటు స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ఈ నిర్ణయానికి పూర్తి మద్దతు ప్రకటించారు. నంచర్ల పంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయం చుట్టుపక్కల గ్రామాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారడమే కాకుండా, అందరి ప్రశంసలు అందుకుంటోంది.

# యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారిని కరుణ

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల రైతులకు యూరియా ఎరువును సకాలంలో పారదర్శకంగా అందించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ ప్రక్రియ ప్రారంభం అయిందని మండల వ్యవసాయ అధికారి కరుణ తెలిపారు.రైతులు తమకు అవసరమైన యూరియాను ఇకపై ఆన్ లైన్ యాప్ ద్వారా బుక్ చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానం ద్వారా రైతులు ముందస్తుగా యూరియాను బుక్ చేసుకుని తమకు కేటాయించిన కేంద్రంలో సులభంగా యూరియాకొనుగోలు చేసుకోవచ్చని ప్రస్తుతం గొల్లపల్లి మండలంలో 5000 యూరియా సంచులు అందుబాటులో ఉన్నాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన మేరకు యూరియా సరఫరా చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. యూరియా పంపిణీ రైతుల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా దశలవారీగా నిర్వహిస్తామని ప్రతి విడత మధ్య 15 రోజుల వ్యవధి ఉంటుందని అన్నారు.రైతులు రేపటి నుండి యాప్ లో రైతులు నేరుగా తమ వివరాలు నమోదు చేసుకొని యూరియా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసినా రైతులు తమ మండలంలోని గుర్తించిన ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా యూరియా కొనుగోలు చేసుకోవచ్చని యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నందున రైతులు ఎలాంటి అందోలన చెందాల్సిన అవసరం లేదని యాప్ కు సంబంధించిన సాంకేతిక సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 1237157ను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :**మెట్‌పల్లి పట్టణంలోని 7వ వార్డులో స్వరూపాక ఊర్మిళ నూతన ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పనులను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టి పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు.సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని వారు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నునుగొండ నరేష్, ధర్మపురి స్వరూప. వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్‌చార్జి జాకీర్, లబ్ధిదారురాలు స్వరూపాక ఊర్మిళ,రాజయ్య,కాల నీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**ప్రజాపక్షం/పెగడపల్లి :** విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి సులోచన అన్నారు. మండల పరిధిలోని నామపూర్,ఐతుపల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఆయా గ్రామాల సర్పంచులు చిర్ర రజితరమణాకర్ (నామపూర్),మేకల అంజమ్మ మల్లయ్య (ఐతుపల్లి) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఈఓ సులోచన,సర్పంచులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పుస్తకాలు అందజేయడం వల్ల చదువుల్లో వెనుకబడకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉన్నాయని, విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో నామపూర్ ఉప సర్పంచ్ గోలి సంజీవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి చింత లావణ్య, ఏఏపీసీ చైర్మన్ పాలోజి భాగ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. పుస్తకాలు అందుకున్న విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** కేజీబీవీ లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది,కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యాశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి బోధనేతర సిబ్బంది,కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలోని వివిధ కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలను డీఈఓ దృష్టికి నాయకులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లా అధ్యక్షురాలు గొర్రె లస్మక్క మాట్లాడుతూ కేజీబీవీ బోధనేతర సిబ్బందికి కనీస వేతనాన్ని రూ.25,000కు పెంచాలనీ, ఉద్యోగులకు పీఎఫ్ సౌకర్యం అమలు చేయాలనీ, ప్రభుత్వం నుంచి అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేయాలనీ, నైట్ డ్యూటీలను రద్దు చేయాలనీ అన్నారు. కేజీబీవీలు జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ అయిన చోట్ల అదనంగా బోధనేతర సిబ్బందిని, కార్మికులను నియమించాలనీ డిమాండ్ చేశారు.వినతులను స్వీకరించిన డీఈఓ మాట్లాడుతూ....జిల్లా పరిధిలో పరిష్కరించగల అంశాలపై తప్పకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం నాయకులు డీఈఓ ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొగ్గుల జమున, కావ్య, అజ్మీరా స్వరూప, సుంకం సుజాత,మల్లవ్వ,జీవలత,విజయ,సంతోష, పద్మ,లక్ష్మి ,కళావతి,హారతి,జమున,లక్ష్మి , హనుమవ్వ, లావణ్య, సఫియా, జమున,శ్యామల,ఉయ్యాల కావ్య,రాజ్యలక్ష్మి , లావణ్య, శంకరవ్వ,తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ ప్రారంభంపై స్థానికుల ఆందోళన

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణం 11వ వార్డులో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న విజన్ స్కూల్‌ను తగిన మౌలిక వసతులు లేకుండానే ప్రారంభించడంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలలో విద్యార్థుల కోసం ఆటస్థలం (ప్లేగ్రౌండ్) లేకపోవడం, స్కూల్ బస్సుల పార్కింగ్‌కు సరైన స్థలం అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను వారు గుర్తు చేస్తున్నారు. అలాగే భద్రతా ప్రమాణాలు,ప్రాథమిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు.రేపటి నుంచి విద్యా కార్యక్రమాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఏదైనా అనూహ్య ఘటన చోటుచేసుకుంటే బాధ్యత ఎవరిది అనే ప్రశ్నను స్థానికులు లేవనెత్తుతున్నారు.జాతీయ రహదారికి సమీపంలో పాఠశాల ఉండటంతో విద్యార్థుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అభిప్రాయపడుతున్నారు.సంబంధిత విద్యాశాఖ, మున్సిపల్ అధికారులు వెంటనే పరిశీలించి అనుమతులు, భద్రతా ప్రమాణాలు, మౌలిక వసతులు పూర్తిగా ఉన్నాయో లేదో నిర్ధారించాలని స్థానికులు కోరుతున్నారు.అన్ని నిబంధనలు అమలులో ఉన్న తర్వాతే విద్యా కార్యకలాపాలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మంథని నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చొరవ**

**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ఏకంగా రూ. 5 కోట్ల 25 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం,సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల రామగిరి, మండలంకు రూ. 2 కోట్ల 55 లక్షలు, రామగిరి మండలంకు రూ. 90 లక్షలు, ముత్తారం మండలంకు రూ. కోటి రూపాయలు, (పంచాయతీ భవనంతో కలిపి), కమాన్‌పూర్ మండలంకు రూ. 60 లక్షలు, పాలకుర్తి మండలంకు రూ.20 లక్ష లు మంజూరు అయ్యాయి.

## పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించండి

**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామస్తులందరూ సకాలంలో నల్లా,ఇంటి పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి కోరారు.బుధవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో చెల్లించాలని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సకాలంలో స్పందించి నల్లా,ఇంటి పన్నులు చెల్లించడం ద్వారా గ్రామపంచాయతీ ప్రగతికి సహకరించాలని కార్యదర్శి మల్లేశ్వరి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**ప్రజాపక్షం/రామగిరి:** రామగిరి మండలం సుందిల్ల గ్రామానికి చెందిన యువకులు గడ్డం సంతోష్,గడ్డం వెంకటేష్ లు వారితో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు బుధవారం రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పా ర్టీలోకి ఆహ్వానించారు. సుందిల్ల గ్రామంనికి చెందిన భోగిరి రవళి దివాకర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన మల్లేశం

**ప్రజాపక్షం / జమ్మికుంట :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా రుద్రాక్షల మల్లేశం బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ రైతులు పండించిన పంట దళారులకు విక్రయించకుండా నేరుగా మార్కెట్ కు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఆయన రైతులకు సూచించారు. మల్లేశం గతంలో వ్యవసాయ మార్కెట్‌లో విధులు నిర్వహించిన అనుభవం ఉంది. మార్కెట్ కార్యదర్శిగా మల్లీ మల్లేశం పదవీ బాధ్యతలు స్వీకరించడం పట్ల రైతులు, అడ్తి వ్యాపారులు తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్కూల్ పిల్లలకు బస్సు సౌకర్యాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/రామగిరి :** ఎనిమిదవ ఇంక్లైన్‌లో సింగరేణి హైస్కూల్‌లో ప్రవేశపెట్టి గత సంవత్సరం బస్సును టెండర్ ప్రక్రియ దశలో ఉన్నదని చెప్పుకుంటూ వచ్చి ఇప్పటివరకు అది టెండర్‌లో ఉందా టెండర్ దశలో ఉందా కాంట్రాక్టర్లు వేయలేదా పిల్లలకు యాజమాన్యాలు చెప్పడం లేదు ఈ బస్ కూడా ఎగనామం పెడదామని చూస్తున్న అర్జీ 2 యాజమాన్యంస్కూల్లో చదువుతున్న సింగరేణి కార్మికుల పిల్లలకు బస్సు సౌకర్యాన్ని ఎత్తివేయడాన్ని విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యతోపాటు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఉన్నది కాబట్టి అలాంటి సమయంలో రవాణా సౌకర్యాన్ని ఎత్తివేయడం విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు. సెంటినరీ కాలనీ నుండి ఎనిమిదోవ కాలనీకి ఆటోలలో స్కూలుకు పిల్లలను పంపడం తల్లిదండ్రులు చాలా ఇబ్బంది పడుతున్నారనీ సింగరేణి కాలరీస్ కంపెనీ కార్మికుల పట్ల కార్మిక కుటుంబాల పట్ల విద్యా పట్ల ఎంత నిర్లక్ష్యము చేస్తున్నదో కార్మికులందరూ గమనిస్తున్నారు.రాజకీయ నాయకులు కోసం సింగరేణి యాజమాన్యం మీటింగులకు ఎంత ఖర్చు అయినా పెట్టడం అలవాటు అయినది కంపెనీకి కంపెనీలో మిషనరీ కి కావాల్సిన స్పేర్ పార్ట్స్ అందజేయడం లో నిర్లక్ష్యం వహించడం ఇవి అన్ని పైనుంచి కింది స్థాయి అధికారులను క్షేత్రస్థాయిలో కార్మికులు గమనిస్తూ ఉన్నారు. 8 ఇంక్లియన్ నుండి సెంటినరీ కాలనీ స్కూల్ బస్ ఈ విద్యా సంవత్సరం ప్రవేశ పెట్టకపోతే అర్జీ టు జి. ఏం ఆఫీస్ ముట్టడిస్తామని ఏఐటీయూసీ అర్జీ3 బ్రాంచ్ కార్యదర్శి ఎంఆర్సిరెడ్డి హెచ్చరించారు.

## మెడికవర్‌లో మినిమల్లి ఇన్వాసివ్ గుండె శస్త్ర చికిత్స

**కార్డియోథొరాసిక్ సర్జన్ డా.రవికుమార్**



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** మెట్రో నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండే అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియోవాస్క్యులర్ సర్జరీని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్ వెల్లడించారు. బుధవారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా ఛాతినొప్పి, తీవ్రమైన ఆయాసం, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న జగిత్యాలకు చెందిన 54 ఏళ్ల మాధవి చికిత్స కోసమ మెడికవర్ ఆసుపత్రికి రాగా వైద్య పరీక్షల్లో ఆమె గుండెలోని ప్రధాన మైట్రల్ వాల్వ్ మూసుకుపోయినట్లు గుర్తించామన్నారు. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో ఓపెన్ హార్ట్ సర్జరీ నిర్వహిస్తామని అయితే ఆ పద్ధతిలో రోగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని వివరించారు. రోగి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకొని ఛాతి కింది భాగంలో చిన్న గాటు ద్వారా మినిమల్లీ ఇన్వాసివ్ పద్ధతిలో మైట్రల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని రోగి కుటుంబ సభ్యులకు వివరించగా వారు అంగీకరించడంతో శస్త్ర చికిత్స విజవవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జీరీ వల్ల నొప్పి, రక్తస్రావం, ఇన్ఫెక్షన్ల ప్రమాదం తగ్గడమే కాకుండా రోగి వేగంగా కోలుకుంటుందని వివరించారు. ప్రస్తుతం మాధవి పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. అత్యాధునిక వైద్య సేవలను సైతం ఆరోగ్య శ్రీ పరిధిలో అందించి కొత్త జీవితం ప్రసాదించిన మెడికవర్ వైద్య బృందానికి రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో కార్డియాలజిస్టులు డాక్టర్లు అనీష్ పబ్బ, వాసుదేవరెడ్డి, అనెస్థిషియా డా.విష్ణువర్ధన్ రెడ్డి, సూపరింటెండెంట్ డా.ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానేరు విద్యా సంస్థల్లో న్యూ అకాడమిక్ ఇయర్ ప్రారంభం




**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** కరీంనగర్‌లోని మానేరు విద్యా సంస్థల్లో 202627 విద్యా సంవత్సరాన్ని బుధవారం ఘనంగా ప్రారంభిచారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను రంగురంగుల అలంకరణలతో పాటు విద్యార్థులను ఆకట్టుకునేలా ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. కొత్తగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు మానేరు విద్యా సంస్థల చైర్మన్ కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ సునీత్ రెడ్డిలు పుష్ప గుచ్చాలు అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బలమైన పునాది పాఠశాల విద్యతోనే ఏర్పడుతుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతోపాటు క్రమశిక్షణ, విలువలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు కూడా ఎంతో అవసరమన్నారు. కరీంనగర్‌లో మానేరు విద్యా సంస్థలు ప్రారంభించి 40 ఏళ్లు గడిచిందన్నారు. మానేరు విద్యా సంస్థలు విద్యార్థులను కేవలం పాఠ్యంశాలకే పరిమితం చేయకుండా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రిన్సిపల్స్, ఇన్చార్జీలు, కోఆర్డినేటర్లు, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మండల ఫోటో స్టూడియోల బంద్ జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం / జమ్మికుంట :** జమ్మికుంట మండలంలోని ఫోటో స్టూడియోల యజమానులు బుధవారం చేపట్టిన బంద్ విజయవంతమైందని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఎం.డి.ముస్తఫా పేర్కొన్నారు. భవిష్యత్‌లో కూడా ఇదే విధమైన ఐకమత్యాన్ని సహాయ సహకారాలను కొనసాగించాలని ఆయన కోరారు. ప్రస్తుతం మార్కెట్‌లో ముడి సరుకుల ధరలు, ప్రింటింగ్ ఖర్చులు స్టూడియో సంబంధిత వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ఈ భారాన్ని దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా ఫోటోస్టూడియోల సేవల ధరలను స్వల్పంగా సవరించడం జరిగిందన్నారు. ఈ ధరలు జూన్ 18 నుంచి మండలంలోని అన్ని స్టూడియోలలో అమలులోకి వస్తాయని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేందర్, మండల ఉపాధ్యక్షులు యం.డి. అజార్, ప్రధాన కార్యదర్శి దొడ్డే ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు పొనగంటి విజయ్రాజులతోపాటు ఫోటోగ్రాఫర్లు రత్నకుమార్, రాంబాబు, రవి, సునీల్ ఉపేందర్ తోట రాజేందర్, గౌతం, నాని, శ్రీను, ప్రవీణ్, హరీశ్, శ్రీనాథ్, జానీ, ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి రూ.30 వేల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** శ్రీ పాటి అభయాంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి పనుల కోసం ఆలయ కమిటీ అధ్యక్షులు నడిపెల్లి గోపాలరావు, జనగామ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామల,రమేష్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా, బుధవారం రోజున దేవాలయ అభివృద్ధి కోసం రూ.30,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నీలం సంజీవ్ పటేల్, ఆరేళ్ల రవితేజ, పోలాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి స్థానిక ప్రజలు,దాతలు ముందుకు రావాలని వారు కోరారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** ఆధునిక కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురం గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు,లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నా రు. బ్యాంక్ వివరాలు,ఓటీపీ లు ఎవరికీ చెప్పకూడదని సూచించారు .ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనిమెంగని సమతతిరుపతి, ము త్తారం సబ్ ఇన్స్పెక్టర్ రవి కుమార్,రామగిరి ఎస్సై శ్రీనివాస్, మంథని ఎస్సై రమేష్,ఏఎస్సై చంద్రమౌళి పోలీస్ సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలసదన్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**సంక్షేమ అధికారి( ఇంచార్జ్) కాళిందిని**

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో శ్రీ రామ టాకీస్ సమీపంలో నిర్వహిస్తున్న బాలసదన్ (చిల్డ్రెన్ హోమ్ ఫర్ గర్ల్స్) లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు (ఇంచార్జ్) జిల్లా సంక్షేమ అధికారి కాళిందిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అనాథలు, విడిచిపెట్టబడిన వారు , క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న 6 నుండి 18 సంవత్సరాల లోపు బాలికలు ప్రవేశానికి అర్హులని ఆయన పేర్కొన్నారు .అర్హత కలిగిన బాలికల తల్లిదండ్రులు, సంరక్షకులు, సంబంధిత అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 6300398362 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ



**ప్రజాపక్షం/ముత్తారం :** అంగన్‌వాడీ కేంద్రాలే చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాదులు అని సర్పంచ్ అత్తె చంద్రమౌళి అన్నారు .బుధవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలోని అంగన్వాడి సెంటర్ 2 వ కేంద్రంలోని చిన్నారులకు సరపంచ్ అత్తె చంద్రమౌళి, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న,అంగన్వాడి టీచర్ రుక్మిణి ఆధ్వర్యంలో యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అమ్మ మాట అంగన్వాడి బాట కార్య క్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రం లోని చిన్నారులకు యూనిఫామ్ అందించడం జరిగింది అన్నారు.అంతేకాకుండా అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టియుసి పోరాటం

## యూనియన్ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు




**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎన్టియుసి యూనియన్ పోరాటాలను నిరంతరం కొనసాగిస్తుందని ఆ యూనియన్ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్‌పీ1 గనిపై కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టిబిజికెఎస్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల సంఖ్య 65 వేల నుంచి 40 వేల వరకు తగ్గించబడిందని, కొత్త బొగ్గు గనుల ప్రారంభంలో విఫలమయ్యారని విమర్శించారు. సింగరేణి సంస్థ ఒకప్పుడు రూ.11,500 కోట్ల మిగులు నిధులు కలిగి ఉండగా, ప్రస్తుతం రూ.50 వేల కోట్లకు పైగా బకాయిల భారంలోకి వెళ్లిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంఎండిఆర్ చట్టం కారణంగా తెలంగాణకు చెందిన బొగ్గు బ్లాకులు సింగరేణికి దక్కకుండా పోయాయని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి జరుగుతోందని తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడం, ప్రమాద బీమాను రూ.1.50 కోట్లకు పెంచడం, సహజ మరణ బీమాను రూ.10 లక్షలకు వర్తింపజేయడం, పదవీ విరమణ పొందిన కార్మికులకు కూడా రూ.30 లక్షల ప్రమాద బీమా అమలు చేయడం వంటి నిర్ణయాలు కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించాయని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి లాభాల్లో వాటా కల్పించిన ఘనత ఐఎన్టియుసికే దక్కుతుందని, వారికి మెరుగైన వేతనాలు, వైద్య, వసతి సదుపాయాల కోసం చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలో కొత్త గనుల ఏర్పాటు, ఎక్స్‌టెన్షన్ గనుల పనులు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికుల అలవెన్సులపై ఆదాయపన్ను రీయింబర్స్‌మెంట్, మారు పేర్లు, కోర్టు కేసులు వంటి పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు సీహెచ్ భీమ్‌రావు, కలవేణి శ్యామ్, గరిగ స్వామి, పి. తిరుపతి రాజు, పేరం రమేష్, వెంకటేశ్వర్లు, పిట్ కార్యదర్శి పి. శ్రీధర్, సెంట్రల్ నాయకులు రావుల అనిల్, బ్రాంచ్ నాయకులు ఎం. వెంకటేష్, ఎంబడి తిరుపతి, జొన్నల కుమార్, నరసింహస్వామి పాల్గొన్నారు.

## సేవకు తగిన గుర్తింపు

### నిరుపేదల సేవలో ముందున్న స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీకి జాతీయ అవార్డు

**ప్రజాపక్షం/మంచిర్యాల :** సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీకి ప్రతిష్టాత్మకమైన 'భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డు' లభించింది. గత సంవత్సరం నుంచి నిరంతరంగా పేదలు, నిరుపేదలు, అంగవైకల్యం కలిగిన వ్యక్తులు, పేద విద్యార్థులకు సేవలందిస్తూ వస్తున్న ఈ సంస్థను గుర్తించి స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్‌జీవో ఆధ్వర్యంలో ఈ జాతీయ అవార్డును ప్రదానం చేశారు. స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిరుపేదలకు ఆహార పంపిణీ, నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే పేద విద్యార్థులకు చదువుకు అవసరమైన స్టేషనరీ సామగ్రిని అందించడంతో పాటు అంగవైకల్యం కలిగిన వారికి దుస్తులు పంపిణీ చేస్తున్నారు. కాలానుగుణంగా ప్రజల అవసరాలను గుర్తించి వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతూ పేద ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్‌జీవో ప్రతినిధులు సంస్థను జాతీయ స్థాయిలో ఎంపిక చేసి 'భారతీయ స్ఫూర్తి సేవరత్న నేషనల్ అవార్డు' అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు గ్రేసీ మని, ప్రధాన కార్యదర్శి గంగారపు సత్యపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు తమ సంస్థ చేస్తున్న సేవలకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నామని, భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంతో పేదలు, అవసరమైన వారికి సేవలు అందించే కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని వారు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## పాఠశాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తూ కృషి చేస్తుందని సిర్పూర్ గ్రామ సర్పంచ్ పెంట సౌజన్య శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చేపట్టిన అక్షరాభ్యాస కార్యక్రమంలో సర్పంచ్ సౌజన్య శ్రీనివాస్ పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని జరిపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అంగన్వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.

## సర్పంచ్‌ల నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/పెంబి :** పెంబి మండల ఉప సర్ప ంచ్ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మట్ట రాజాబాబు, ఉపాధ్యక్షులుగా భూక్యా నరేష్ జనరల్ సెక్రెటరీ గా గోదూరి రజిత భూమేష్, కోశాధికారి గా కొమ్రం సగ్గు సలహాదారులు , చింత అనసూయ ఎన్నికయ్యారు. ఎన్నికయిన సభ్యులను శాలువలతో సన్మానించడం జరిగింది.

## ర్యాంకు సంపాదించడం అభినందనీయం

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణంలోని జయశకంర్ కాలనీకి చెందిన కిష్టాపురం సాయి ప్రణవ్ ఇటీవల వెలువడిన ఐఐటి పరీక్ష పలితాల్లో జాతీయస్థాయిలో 11569 ర్యాంకును సాధించిన సందర్భంగా ఆయనకు బుదవారం రోజు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. కష్టపడి చదివి మంచి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రికి జాతీకి గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బెజ్జంకి రవీంద్రా చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అమ్ముల సాగర్ భైంసా పట్టణ కోశాధికారి చిలుముల అశోకవర్ధన చారి కార్యవర్గ సభ్యులు లక్ష్మీ నారాయణ చారి కలికోట సాయినాథ్ ఎర్రోత్ ఆనంద్ కట్ట లవన్ , పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి

### ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి మండల కేంద్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో కొనసాగుతున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని పలువురు ప్రైవేట్ పాఠశాలలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, షూలు, చెప్పులు, ఇతర స్టేషనరీ వస్తువులను పాఠశాలల ద్వారానే విక్రయిస్తూ మార్కెట్ ధరల కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారని తెలిపారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం పాఠశాల ఆవరణలో లేదా పాఠశాలకు అనుబంధంగా ఉన్న దుకాణాల ద్వారా పాఠ్యపుస్తకాలు విక్రయించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. అయినప్పటికీ కొన్ని పాఠశాల యాజమాన్యాలు నిబంధనలను పట్టించుకోకుండా విచ్చలవిడిగా పుస్తకాల విక్రయాలు కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా ఈ అంశంపై ప్రశ్నించిన తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తూ తమ పిల్లలకు బదిలీ ధృవీకరణ పత్రాలు తీసుకుని వెళ్లాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని సంఘాల నాయకులు విమర్శించారు. వెంటనే మండల విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, ఇతర విద్యా సామగ్రి విక్రయిస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, రేగుంట క్రాంతికుమార్, బచ్చలి అభిరామ్ పాల్గొన్నారు.

## ఫీజు దోపిడీ చేసే కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించొద్దు

### నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్

**ప్రజాపక్షం/మంచిర్యాల :** రాష్ట్రంలో ఫీజుల దోపిడీ చేస్తూ కోట్లు సంపాదిస్తున్న కార్పొరేట్ సంస్థలను రాజకీయ పార్టీలు ప్రోత్సహించొద్దని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ అన్నారు. నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్పొరేట్ హఠావో బడ్జెట్ పాఠశాల బచావో పేరుతో బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ హర్ష డిగ్రీ కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వక్తలు రంగు రాజేశం, నీరటి రామ్ ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొందరు కార్పొరేట్ యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజుల రూపంలో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒకే అనుమతితో ఏసీ, ఐఐటీ, నీట్ అంటూ వివిధ పేర్లతో క్యాంపస్లు నడిపిస్తూ విద్యావ్యాపారానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవేశాల రుసుము కింద ఐదు వేల నుంచి పది వేల వరకు వసూలు చేయడమే కాకుండా విద్యాసంస్థలను సేవలా కాకుండా వ్యాపారంగా నడిపిస్తున్నారని అన్నారు. బుక్స్, యూనిఫామ్స్, ఇతర సామగ్రిని అమ్ముతూ విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చారని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దల అండతో తాము ఏం చేసినా చెల్లుతుందనే ధీమాతో ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టిస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ యాజమాన్యాలు ఇప్పటికైనా తమ బుద్ధి మార్చుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే విద్యాసంస్థలను నడిపించాలని, లేనిపక్షంలో విద్యాదోపిడీపై ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వివిధ విద్యార్థి, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, బిఆర్ఎస్వీ నాయకులు నక్క తిరుపతి, జనసేన నాయకులు ప్రకాష్, నీరటి రాకేష్, జాబు ఆశిష్, మణి చరణ్, కరుణాకర్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం / వాంకిడి :** జూన్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని యోగ మాస్టర్ సెండే రవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం వాంకిడి మేజర్ గ్రామపంచాయతీలో యోగపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, మనస్సు, శరీరం, ఆత్మను సమన్వయం చేసే భారతీయ ఋషుల గొప్ప జీవన విధానమని తెలిపారు. ఆధునిక కాలంలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళనలు, అనారోగ్య సమస్యల నుంచి బయటపడటానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. యోగ సాధన వల్ల రక్తపోటు, మధుమేహం, ఊబకాయం వంటి అనేక జీవనశైలి వ్యాధులను నియంత్రించుకోవచ్చని వివరించారు. అనంతరం యోగాసనాల ప్రాముఖ్యతను వివరించి కొన్ని ప్రాథమిక యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చునార్కర్ సతీష్, ఉపసర్పంచ్ దీపక్ ముండే, మాజీ సర్పంచ్ బండే తుకారం, గ్రామపంచాయతీ సిబ్బంది, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**ప్రజాపక్షం/వాంకిడి :** విద్యార్థులు ఉన్నతంగా చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జైత్‌పూర్ గ్రామపంచాయతీ సర్పంచి కోలే జ్యోతి ఆకాంక్షించారు. వాంకిడి మండలంలోని జైత్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల జైత్‌పూర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, ఏకరూప దుస్తులు, పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ విద్యలో రాణించాలని సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ తప్పనిసరిగా ప్రతి రోజు పాఠశాలకు వెళ్లేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. విద్యార్థులు ఇంటి వద్ద కూడా చదువుకునేలా ప్రోత్సహించి వారి భవిష్యత్‌కు బలమైన పునాది వేయాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంధాని క్లస్టర్ విద్యా వనరుల కేంద్రం సమన్వయకర్త దుర్గం సందీప్, గ్రామ నాయకులు కోలే పత్రు, కోలే సదాశివ పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం... గడ్డి వాము దగ్ధం...



**ప్రజాపక్షం/తానూర్ :** తానూర్ మండలంలోని ఉమ్రి (కె)లో షార్ట్ సర్క్యూట్ తో బుధవారం ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. రైతు కదం బాబురావు పశువల పాకలో మంటలు చెలరేగి పక్కనే ఉన్న గడ్డివాము పూర్తిగా కాలిపోయింది. దీనివల్ల సుమారు. రూ. 1.30 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వం స్పందించి తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

# వంట గ్యాస్‌కు ఇకెవైసి తప్పనిసరి చేసుకోండి

**ప్రజాపక్షం/మోర్తాడ్:** వంట గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలని నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని కవిత ఇండేన్ గ్యాస్ వినియోగదారులకు కవిత ఇండియన్ గ్యాస్ యజమాని అంబాల శ్రీనివాస్ సూచించారు. బయోమెట్రిక్ ఆధార్ అథెంటికేషన్ (బి.ఏ.ఏ) తప్పనిసరిగా చేస్తూ ఎల్.పి.జి వినియోగదారులకు ఈ కింది విధంగా సూచనలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎల్పిజి కనెక్షన్ వినియోగించడం ద్వారా ప్రత్యక్ష లబ్ధి పొందుతున్న లబ్ధిదారులు అందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవడం ద్వారా వారి యొక్క భవిష్యత్ లబ్ధిని కోల్పోకుండా ఉంటారన్నారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన స్కీం లబ్ధిదారులు తప్పనిసరిగా చేయించుకోవాలని, ఇంత వరకు ఈ కేవైసీ చేయించుకొని ఎల్పిజి లబ్ధిదారులు, వినియోగదారులు 30 /6/2026 లోగా ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దీపం పథకం, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, మహాలక్ష్మి పథకం వంటి ప్రత్యక్ష లబ్ధిపొందే వినియోగదారులందరూ, జనరల్ కనెక్షన్ ఉన్న వారు ఎల్పిజి, ఈ కేవైసీ తప్పక చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఎల్పిజి లబ్ధిదారులు, వినియోగదారులు చనిపోయినట్లయితే వారి వారసులు, తగు ధ్రువీకరణ పత్రాలతో ఎల్పిజి కనెక్షన్ ను వారి పేరు మార్పు చేసుకొని లబ్ధిని కొనసాగించవచ్చునని కేవైసీ, ఇప్పటి వరకు చేసుకొని వినియోగదారులు మా యొక్క డెలివరీ బాయ్స్ దగ్గర కాని, మోర్తాడ్ ఇండేన్ గ్యాస్ ఆఫీస్ లో కాని చేసుకొని మీ యొక్క కనెక్షన్ యథావిధిగా ఉండేవిధంగా చూసుకోవాలని అంబాల శ్రీనివాస్ తెలిపారు.

## ఆలయంలో చోరీ



**ప్రజాపక్షం/కోటగిరి :** మండల కేంద్రంలోని శ్రీ సాయి అయ్యప్ప దేవాలయంలో మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంట నుంచి 2 గంటలమధ్యలో దొంగలు పడి ఆలయాల్లోని హుండీలు పగలగొట్టి వాటిలో నగదును అపహరించినట్లు బుధవారం తెల్లవారుజామున సమాచారమందుకున్న ఎస్సై శ్రీనివాస్ క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించారు. సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## వేగ నియంత్రణ గేట్లు



## అందజేత

**ప్రజాపక్షం/కోటగిరి:** మండల కేంద్రంలో బుధవారం యశశ్రీ ప్రైవేట్ పాఠశాల ఎస్సై శ్రీనివాస్‌కు రెండు రహదారి వేగ నియంత్రణ గేట్లు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, మాజీ

# అధికార పార్టీ నాయకుడి సెటిల్‌మెంట్ దందా



**ప్రజాపక్షం/ధర్పల్లి:** కాంగ్రెస్ అంటే అంతా తానే అన్నట్లుగా వ్యవహరిస్తున్న ఓ స్థానిక నాయకుడి తీరుపై స్వంత పార్టీలోనూ వ్యతిరేక స్వరాలు వినిపిస్తున్నాయి. సదరు నాయకుడి నిరంకుశ వైఖరితో తాము పార్టీలో పొసగలేక పోతున్నామని పలువురు సీనియర్లు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమాలర్కులకు అండగా ఉంటూ పలు సెటిల్‌మెంట్ దందాలకు పాల్పడుతున్నట్లు ఆయనపై విమర్శలు ఉన్నాయి. గత కొంతకాలంగా సదరు నాయకుడు వ్యవహరిస్తున్న తీరుపై స్వంత పార్టీ కార్యకర్తలే జీర్ణించుకోలేని పరిస్థితి కనిపిస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ సందర్భంగా సదరు నాయకుడు ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టించినట్లు స్వంత పార్టీ నాయకులే విమర్శించిన విషయం తెలిసిందే. తాజాగా వివాదాస్పద భూములే లక్ష్యంగా చేసుకొని సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నట్లు ఆయనపై విమర్శలున్నాయి. గత కొంతకాలంగా సదరు నాయకుడువ్యవహరిస్తున్న తీరుపై స్వంత పార్టీ కార్యకర్తలే జీర్ణించుకోలేని పరిస్థితి కనిపిస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ సందర్భంగా సదరు నాయకుడు ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టించినట్లు స్వంత పార్టీ నాయకులే విమర్శించిన విషయం తెలిసిందే. తాజాగా వివాదాస్పద భూములే లక్ష్యంగా చేసుకొని సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం ఎమ్మెల్యే పేరు చెప్పుకుంటూ అధికారులను పావులుగా వాడుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇటీవల ఒక వివాదాస్పద భూమిలో తల దూర్చిన సదరు నాయకుడు విక్రయదారుడి తరపున అన్ని తానై వ్యవహారం నడిపిస్తున్నట్లు తెలిసింది. భూమి కబ్జా ఇప్పించటంతో పాటు పట్టా మార్పిడి చేయించే బాధ్యత తనదేనని చెప్పి కొనుగోలు దారులకు హామీనిచ్చినట్లు తెలిసింది. పార్టీ చేజారిపోకుండా ఉండేందు కోసం సదరు నాయకుడు ముందు జాగ్రత్తగా వారి నుండి పెద్ద మొత్తంలో నగదును కూడా తీసుకొని తన వద్ద పెట్టుకున్నట్లు తెలిసింది. మోకాపై బాధితులు తిరగబడటంతో సదరు నాయకుడు తోక ముడిచినట్లు తెలిసింది. మండలంలో ఏ పని కావలన్నా అతడే అనే రీతిలో పైరవీకారుడిగా చలామణి అవుతున్న సదరు నాయకుడి వ్యవహారం ఇలాగే కొనసాగితే ముున్ముందు పార్టీకి నష్టం వాటిల్లే అవకాశముందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా...

### నగర మేయర్ కూరగాయల ఉమారాణి



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నగరపాలక సంస్థ పనిచేస్తుందని, ప్రజల సమస్యలను కార్యాలయాల్లో కూర్చొని తెలుసుకోవడం కంటే క్షేత్రస్తాయిలో పర్యటించి ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా వేగవంతమైన పరిష్కారాలు అందించడం సాధ్యమవుతుందని మేయర్ కూరగాయల ఉమారాణి అన్నారు. బుధవారం మునిసిపల్ కమిషనర్ దిలీప్ కుమార్‌తో కలిసి స్థానిక 59,10,21 డివిజన్లలో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, ప్రతి పనికి నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తిచేయాలన్నారు. ప్రజలకు పారదర్శకమైన, ప్రజా పాలనను అందించాలనే సంకల్పంతో డివిజన్లలోని కాలనీలు, ప్రధాన రహదారులు, అంతర్గత వీదులు, డ్రైనేజీ కాలువలు, తాగునీటి సరఫరా వ్యవస్తలు, పారిశుద్య నిర్వహణ, వీధి దీపాల పరిస్తితి తదితర అంశాలను పరిశీలించామన్నారు. పర్యటన సందర్భంగా కాలనీవాసులకు తమ ప్రాంతాల్లో నెలకొన్న వివిద సమస్యలను తమ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారులతో అక్కడికక్కడే చర్చించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించామన్నారు. ప్రత్యేకంగా తాగునీటి సరఫరాలో అంతరాయాలు, డ్రైనేజీ సమస్యల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, పారిశుద్య నిర్వహణలో లోపాలు వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం ఆయా డివిజన్లలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్, కమిషనర్ పనుల నాణ్యత, పురోగతిపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల స్థానిక కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు, ప్రజా ప్రతినిదులు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత సమాజం కోసం...



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం ప్రమాద రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని, భద్రతా నియమాల్ని పాటించడం వల్ల తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చునని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ అన్నారు. బుధవారం ఉదయం నిజామాబాద్ బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్తులకు మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదనే నిబంధనలు, మద్యంసేవించి వాహనాలు నడపడం వల్ల సంభవించే ప్రమాదాలు, చట్టపరమైన చర్యల గురించి వివరించారు. విద్యార్థులు చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలని, తల్లిదండ్రులు కూడా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ట్రాఫిక్ నియమాల పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గురుచరణ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై బిఎల్ఎలకు శిక్షణ

**ప్రజాపక్షం/కమ్మర్‌పలి:** మండల కేంద్రంలోని రైతువేదికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లకు బుధవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహించారు. ఓటరు జాబితాల సవరణ, తప్పులు లేకుండా జాబితాల తయారీ, గ్రామాల్లో బీఎల్ఓలకు అందించాల్సిన సహకారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, ట్రేనర్ శేఖర్, ప్రభాకర్, ఆర్ఐ శరత్ పాల్గొన్నారు.

# గర్భిణిలకు అవసరమైన అన్ని వైద్య సేవలు అందించాలి

**ప్రజాపక్షం/బోధన్:** గర్భిణీలకు అవసరమైన అన్ని వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ వైద్యులకు సూచించారు. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ ఆధ్వర్యంలో బుధవారం మార్పు కన్వర్జేన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ రాజశ్రీ మాట్లాడారు. గర్భిణీలకు నాణ్యమైన గర్భదారణ పూర్వ సేవలు అందించాలని, తప్పనిసరిగా ఎఎన్సి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గర్భిణీలలో అత్యవసర సేవలు అవసరమున్న వారిని గుర్తించి ముందుగానే ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. సాధారణ ప్రసవాల శాతం పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మాతృ మరణాలు శిశు మరణాలు సంభవించకుండా ప్రతి గర్భిణీ ని క్షుణ్ణంగా పర్యవేక్షించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా ఆస్పత్రి వరకు అన్ని విభాగాల మధ్య సమన్వయంతోబృందం సభ్యులు సమావేశంలో చురుకుగా పాల్గొని ప్రతి గర్భిణీకి అవసరమైన అన్ని ఆరోగ్య సేవలు అందేలా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ మాతృ శిశు ఆరోగ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీనివాస్, బోధన్ డివిజన్ జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ విద్య, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మోరా ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ధర్మోరా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాలలోని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మానసా లక్ష్మణ్ పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. విద్య వజ్రాయుధం లాంటిదని, విద్యార్థుల నమోదుకు, పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎర్రోజు రఘునందన చారి మాట్లాడుతూ.. మన ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యా వంతులై నిబద్ధత తో పని చేసే ఉపాధ్యాయులు ఉన్నారని గ్రామంలోని పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్, కార్యదర్శి సతీష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మీరా చిన్నమ్మ, ఉపాధ్యాయులు గణేష్ గౌరవ్, రవికాంత్, క్రాంతి కుమార్, హన్మండ్లు, రేణుకాదేవి, పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య, నోట్‌బుక్‌ల పంపిణీ

**ప్రజాపక్షం/బాల్కొండ :** ఉన్నతపాఠశాలల్లో ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లను సర్పంచ్ గాండ్ల రాజేష్ చేతుల మీదుగా విద్యార్థులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాటలో భాగంగా ఎంఈఓ బట్టు రాజేశ్వర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినకార్యక్రమానికి హాజరై అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని, కార్పోరేట్‌కు ధీటుగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/ముప్కాల్ :**మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో సర్పంచ్ కొమ్ము లసాయమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు బుధవారం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగారాం, సభ్యులు శ్రీధర్ పాల్గొన్నారు.

# పాఠశాలలకు చేయూత

**ప్రజాపక్షం/మాక్లూర్:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలోభాగంగా ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి పాలకవర్గం, గ్రామపెద్దమనుషులతో కలిసి కట్టుగా తీసుకున్న నిర్ణయం ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు ప్రభుత్వ బడిలో తన బిడ్డను చేర్పించి సర్పంచ్ పాఠశాలకు వీడీసీ చేయూతనందించింది. ధర్మోరా గ్రామస్తులు తీసుకున్న నిర్ణయం అందరికి ఆదర్శంగా నిలుస్తోంది. పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. సుమారు 50 మంది పిల్లలను బుధవారం తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలో చేర్పించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ రూ.25 వేలు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, హెచ్ఎం శంకర్, ఉపాధ్యాయులు కపిల్‌దేవ్, వాలంటీర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత అవగాహన



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలో గ్రామంలోని మెదక్ జిల్లా పోలీసుల కళాబృందం హెడ్ కానిస్టేబుల్ సురేందర్ టీం ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ, ఫైబర్ నేరాలపై, రోడ్డు భద్రత పై, బాల్య వివాహాల పై, కళాజాత ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ ప్రాధాన్యత, సెల్ ఫోన్ వినియోగం, విద్యార్థుల భవిత, అమ్మ నాన్నల విలువ, చదువు సంస్కరణ విలువ, రైతు ఆత్మహత్యలు, మూఢనమ్మకాలపై పాటలు మాటలతో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దేవరాజు యాదవ్, హెడ్ కానిస్టేబుల్ మురళి, కానిస్టేబుల్ నవీన్, నాగరాజు, వార్డు సభ్యులు, కారోబార్ ఎల్లారెడ్డి, నర్సింలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిపిఎస్‌తో విద్యను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

ప్రజాపక్షం/రామాయంపేట:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీపీఎస్ పేరుతో విద్యను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వంద టీపీఎస్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికి ఇప్పటి వరకు కేవలం ఒకటి మాత్రమే అందుబాటులోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి సుమారు మూడేళ్ల అవుతున్న టీపీఎస్ పాఠశాలలపై నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో తెలియదంటేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు ఇప్పటికి ఉపాధ్యాయుల కొరత, మౌళిక వసతులతో కొట్టుమిట్టాడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల కృషి అపారమైనది



ప్రజాపక్షం /కొండాపూర్:గ్రామ పంచాయతీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల కృషి అపారమైనదని గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి కొనియాడారు. పరిశుభ్రత కోసం అహర్నిశలు కష్టపడే సిబ్బందిని అభినందించారు. బుదవారం జాతీయ పారిశుద్ధ్య కార్మికుల దినోత్సవం సందర్భంగా గుంతపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రంలో పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు ,శ్రీపాల్ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా రత్న జాతీయ అవార్డు అందుకున్న కళ్యాణ్‌కుమార్




ప్రజాపక్షం /హత్నూర:హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన అందోలు కల్యాణ్ కుమార్ సేవలను గుర్తించి స్ఫూర్తి సోసైటీ ఇండియా ఎస్‌జీఓ వారు సేవా రత్న జాతీయ అవార్డు ఎంపిక చేశారు. ఈ అవార్డు ఎస్జిఓ పౌండర్ ,చైర్మన్ లయన్ డాక్టర్ అకుల రమేష్ చేతుల మీదుగా మంగళవారం హైదరాబాదులోని కళా భారతిలో జరిగిన కార్యక్రమంలో అవార్డు తీసుకోవడం జరిగిందని అవార్డు గ్రహీత అందోల్ కళ్యాన్ కుమారు తెలిపారు. కాగ గత 10 సంవత్సరాలుగా అందోలు కల్యాణ్ కుమార్ కళ్యాన్ సేవా కేంద్రం ఏర్పాటు చేసి ఎంతో మందికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అదే విధంగా తన సొంత డబ్బులతో 50 మందికి పైగా పేదవారికి బట్టలు ,చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థికసహాయంగా ఆదుకోవడం జరిగింది. గ్రామంలోని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెసులు నోట్ బుక్స్‌లు ,వాలి బాల్ టోర్నమెంట్ కబడ్డీ, టోర్నమెంట్‌లు నిర్వహించడం జరిగింది. గడిచిన రెండేళ్ల కాలంలో కాసాల రెడ్డి ఖానాపూర్ గ్రామాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో వెళ్లడానికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అదే విధంగా అంబెద్కర్ జయంతి సందర్భంగా యువకలకు వాలీబాల్ మెటీరియల్ పంపిణీచేయడం జరిగింది. ఈ విధంగా అందోలు కల్యాణ కుమార్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి వారి సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారం దిశగా వెళ్తున్నాడు. ఆయన సేవలను గుర్తించిన స్ఫూర్తి సర్వీసెస్ సోసైటి వారు ఆయనకు హైదరాబాద్‌లోని కళా భారతిలో జాతీయ స్ఫూర్తి సేవా రత్న జాతీయ అవార్డు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాన్ కుమార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సోసైటి వారి ద్వారా అవార్డు తీసుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



ప్రజాపక్షం/వెల్దుర్తి:రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమల్లో పూర్తిగా విఫలమైందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపూర్ తండాలో గ్రామపంచాయతీ బిల్డింగ్ భూమి పూజ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ ప్రభుత్వంలో గ్రామపంచాయతీ ల దగ్గర గ్రామసభలు పెడుతున్నారు తప్ప గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడం లేదని గతంలో కేసీఆర్ హయాంలో పల్లె ప్రగతి లో భాగంగా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు ఇచ్చి పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాలు గ్రామాల్లో మురికి కాలువలు శుభ్రపరచడం క్రీడా ప్రాంగణాలు తదితర అభివృద్ధి పనులు చేశామని ఆమె తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ అభివృద్ధి అంతా కుంటుపడిందని ఆమె అన్నారు గ్రామ పంచాయతీ లకు రావాల్సిన నిధులు కూడా ఇప్పటివరకు రాలేదని కాంగ్రెస్ పార్టీ వస్తే మార్పు జరుగుతుందని, అనుకున్న ప్రజలకు ఏ మార్పు జరగలేదని ధాన్యం కొనుగోలు పూర్తిగా విఫలమైందని సన్న వడ్లకు బోనస్ ఇప్పటివరకు రాలేదని మహిళలకు 2,500 ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదని పెన్షన్లు 4000 రూపాయలకు పెంచుతామని ఇప్పటివరకు పెంచలేదని నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని 6 గ్యారంటీ అమల్లో పూర్తిగా విఫలమైందని ఆమె అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచిందని ఆమె అన్నారు మళ్లీ రాబోయే రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ నాయక్, మాసాయిపేట మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాసాయిపేట తాసిల్దార్ జ్ఞాన జ్యోతి, రామంతపూర్ తాండ సర్పంచ్ చందర్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ



ప్రజాపక్షం/మెదక్ : కళాభారతిలో నిర్వహించినటువంటి తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర, మెదక్ జిల్లా కమిటీ నియామకం సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా మెదక్ జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు గుడాల సత్యనారయణ ను రాష్ట్ర కమిటీ నియమించారు. ఈ సందర్భంగా గుడాల సత్యనారాయణ మాట్లాడుతూ 14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటంలో ఉద్యమ కళాకారులు తెలంగాణ సాధించడానికి ఎంతగానో కృషి చేశామని తెలిపారు. గత ప్రభుత్వం కళాకారులకు అండగా నిలుస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచి మొండి చేయి చూపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టోలో తెలిపినప్పటికీ మూడు సంవత్సరాలు కావస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కళాకారులు ఇబ్బందులకు గుర్తై మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా కళాకారులపై ప్రేమ చూపి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఇప్పటికైనా నిరుద్యోగ కళాకారుల అండగా నిలుస్తారని ఆశతో ఉన్నాం అన్నారు. జై ఉద్యమ కళాకారులు అని నినాదాన్ని తెలిపారు.

## జాతీయ అవార్డు అందుకున్న పలంచ రాజీవ్ గాంధీ




ప్రజాపక్షం /హత్నూర :హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చెందిన పలంచ రాజీవ్ గాంధీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు కు ఎంపికయ్యారు. ఈ అవార్డు ఎస్‌జిఓ పౌండర్ ,చైర్మన్ లయన డాక్టర్ అకుల రమేష్ చేతుల మీదుగా మంగళవారం తీసుకోవడం జరిగిందని అవార్డు గ్రహీత పలంచ రాజీవ్ గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషన్ అవార్డు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మండలంలోని దళిత సామాజిక వర్గంలో ఉన్న యువత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు తెలియజేశారు. భవిష్యతులో అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజీ మార్గమే రాజమార్గం

### సబ్ ఇన్‌స్పెక్టర్ జి. ఉదయ్ కిరణ్

ప్రజాపక్షం / జన్నారం: జన్నారం మండల ప్రజలు ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని జన్నారం సబ్ ఇన్‌స్పెక్టర్ జి. ఉదయ్ కిరణ్ కోరారు. లోక్ అదాలత్ ద్వారా రాజీకి అనువైన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు, సివిల్ వివాదాలు, ఇతర అర్హత గల కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని బుధవారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ న్యాయ ప్రక్రియలో కేసుల పరిష్కారానికి ఎక్కువ సమయం, వ్యయం అయ్యే అవకాశముంటుందని, అయితే లోక్ అదాలత్ ద్వారా తక్కువ సమయంలోనే కేసులను పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కోర్టులపై ఉన్న భారం తగ్గడంతో పాటు ఇరు పక్షాల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొనేందుకు కూడా లోక్ అదాలత్ దోహదపడుతుందని అన్నారున్నారు. జన్నారం మండల ప్రజలు తమ వివాదాలను న్యాయబద్ధంగా, శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని కోరిన ఆయన, మరిన్ని వివరాల కోసం సంబంధిత కోర్టు లేదా జన్నారం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

## డ్రైనేజీ పనుల ప్రారంభం

ప్రజాపక్షం / తానూర్ : మండలంలోని కోలూర్ తాండాలో బుధవారం రూ. 5 లక్షల నిధులతో డ్రైనజీ నిర్మాణ పనులను సర్పంచ్ నిర్మాబాయి , గణేష్ ప్రారంభించారు. నిధులు మంజూరు చేయించిన మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలూర్ మాజీ సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్ రెడ్డి, నాయకుడు ధర్మేంద్ర తాండా ప్రజలు పాల్గొన్నారు.

## అనుమతి తీసుకొని నిర్మాణం జరుపుతున్నాం

ప్రజాపక్షం/నర్సాపూర్:నర్సాపూర్ పట్టణంలోని ఆరో వార్డు కాజీ గల్లీలో నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణానికి మున్సిపల్ కార్యాలయం నుంచి అనుమతి తీసుకొని నిర్మిస్తున్నామని ఇంటి యజమాని మహమ్మద్ అసలుద్దీన్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేము నిర్మాణం చేపడుతున్న ఇండ్లను కావాలని కొందరు ఫంక్షనల్ నిర్మిస్తున్నామని ఆరోపించడంలో ఎటువంటి నిజం లేదన్నారు నిజం లేదన్నారు. ఈ ఇండ్ల నిర్మాణంలో తనకు టెంట్ హౌస్ దుకాణం ఉన్నందున టెంట్ హౌస్ సామాగ్రి పెట్టడానికి విశాలంగా ఆల్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణాలు చూసి కొందరు ఫంక్షనల్ హాల్ అని అపోహ పడ్డారని, దాంట్లో వాస్తవం లేదని ఆయన స్పష్టంగా తెలిపారు. అయితే కొందరు 1000 గజాల్లో ఫంక్షనల్ నిర్మిస్తున్నారని అనడంతో మున్సిపల్ అధికారులు వచ్చి కొలతలు చేయగా 423 గజాలు ఉన్నట్లు మున్సిపల్ అధికారులు నిర్ధారించారని తెలిపారు.

## విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి..



ప్రజాపక్షం/శివ్వంపేట : విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని శివ్వంపేట ఎస్ఐ మదుకర్‌రెడ్డి అన్నారు. ప్రయివేట్ పాఠశాలలు పునఃప్రారంభంలో విద్యార్థుల భద్రత దృష్ట్యా అన్ని ప్రయివేట్ పాఠశాల స్కూల్ బస్సులను బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ప్రయివేటు పాఠశాలలకు తీసుకెళ్లే బస్సులు ఫిట్‌నెస్ లేకపోతే తప్పకుండా చర్యలు తీసుకుంటామని, వేగాన్ని తగ్గించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఉందని డ్రైవర్లకు సూచనలు చేశారు. ప్రతీ బస్సు డ్రైవర్‌కు లైసెన్సులు తప్పకుండా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రతీ బస్సులో ఫైర్‌గ్యాస్ తప్పకుండా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రయివేటు బస్సుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాల్సిన అవసరం బస్సు యాజమాన్యాల మీద ఉందని ఆయన గుర్తుచేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట హెడ్‌కానిస్టేబుల్ ధర్మ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

